Regd No. N. 45 / M 3813

విడిపత్రిక ౦-౧౦-౬

గోలకొండపత్రిక

102489 ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ ఫా. శ. ౧౩౫౨ చిత్రభాను శ్రావణ బ॥ ౧ (౨౦-౧౧-౧౯౪౨) గురువారము ● సంచిక 33

ప్రభుత్వ భవనాదుల విధ్వంసమునకై ప్లానులు

హిందూస్థాన్ రెడ్ ఆర్మీవారి చర్యనుగురించి
పోలీసు అధికారి హెచ్చరిక

ఇండియాలోని చైనా సేనల కాజ్ఞ

భారతీయుల రాజకీయములలో ప్రవేశించరాదు

మార్షల్ చియాంగ్ కెషేక్ గారి సందేశము

చుంకింగు, ఆగస్టు ౨౬:-

[illegible]

కాన్పూరులో తుపాకుల కాల్పులు

కాన్పూరు, ఆగస్టు ౨౫:-

[illegible]

పోలీసుస్టేషనుపై దాడి

[illegible]

టీలుకిల్లులు, పోలీసు కాల్పులు జరిగిన వార్త అందుచున్నవి.

చందోలీతాలూకాలో ధనపూరులో పోలీసు స్టేషనుతగులబెట్టు ఉద్దేశ్యముతో పైబడిన పెద్ద గుంపును ఎదుర్కొని రాముని హతుడైరి. అంతో సబ్ ఇన్స్పెక్టరు రగుకులం త్రోగులు చంపబడిరి. పోలీసు స్టేషను జనసమూహము చేతిలోపడకుండచేయుటకు పోలీసులు తుపాకులు ప్రేల్చిరి-ముగ్గురికి గుండు దెబ్బతగిలి చనిపోయిరి- తరువాత యీ పోలీసు స్టేషను తగులబెట్టబడినట్లు వార్త తెలియవచ్చెను.) (అ.ప్రె.)

నాగపూర్‌లో హిందూస్థాన్ రెడ్ ఆర్మీ చర్యలు

నాగపూరు, ఆగస్టు ౨౬

అల్లరుల సందర్భమున ౧౫౦౦ మంది అరెస్టు చేయబడిరి- నాగపూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటుగారు ఒక కరపత్రములో యీ క్రింది విషయాలు తెలిపియున్నారు. గత వారములో ప్రభుత్వభవనాలను, ఆస్తిని నాశము చేయు పనులన్నిటిని హిందూస్థాన్ రెడ్ ఆర్మీ అను సంఘము జరిపించినట్లు తెలిసినది- ముందుగా అనుకొన్న ఒకపథకం ప్రకారము యీ విధ్వంసక్రియలను ఒక గుంపు జరిపినట్లు విదితమగుచున్నది- మూడు గుంపులకు చెందినవారు యిద్దరు పోలీసు కానిస్టేబుళ్లను తుపాకులతో కాల్చి గాయపరచిరి. తరువాత వారు స్టేషను ప్రవేశించి తుపాకులను, మందుగుండ్లను, సొమ్ములను, యితరములను ముట్టి వాటిని పట్టుకొనిపోయిరి.

ఇట్టి ప్రమాదకరమగు పనులు గావించు సంఘమును పట్టుకొనుట మిక్కిలి అవసరము- ఈ సంఘమునకు సంబంధించినవారిని అరెస్టు చేయుటకు తగినసమాచారము తెలిపి సహాయపడువారికి రూ 1000 ల బహుమతి యివ్వబడును.

కొన్ని అరెస్టులు

బొంబాయి, ఆగస్టు ౨౬

[illegible]

సంయుక్తరాష్ట్రము

లక్నో, ఆగస్టు ౨౬

[illegible]

సార్ధానా యొద్ద ఒక గ్రామములో పోలీసులు తుపాకులు కాల్చిరి- ప్రజలలో ఒకరు చనిపోయిరి ఆయిదుగురు గాయపడిరి. [illegible] ఈ అల్లరుల సందర్భములో పోలీసువారు [illegible] (అ.ప్రె.)

బరోడా సంస్థానములో గడబిడలు

బరోడా, ఆగస్టు ౨౭

బరోడా సంస్థాన ప్రముఖ కార్యాలయం క్రిందివిధముగ ప్రకటించెను-

"[illegible] సంస్థానములో యుద్ధ కార్యములు చేయరాదని సభవారు తీర్మానించిరి- ఆతీర్మానమును వారు బహిరంగపరచిరి- దానిపై యీ ప్రజామండలి [illegible] దొరతనమువారు పకటించిన మండలి నాయకులలో రామందిని నిర్బంధమునందుంచిరి- ఆ రాత్రి సాయంత్రమున ఊరేగింపు జరుపుటకు మండలివారు నిశ్చయించిరి ఊరేగింపునకు ప్రథమశ్రేణిలో స్త్రీలు నిలబడిరి- పోలీసులు ప్రజలను చెదరిపొమ్మని హెచ్చరించిరి హెచ్చరిక విఫలమయినందున వారు లాఠీప్రయోగము చేసిరి ప్రజలు రాళ్ళు రువ్విరి- రాళ్ల దెబ్బలు సైనికులకు, పోలీసు అధికారులకు తగిలినందున తుపాకులను ప్రేల్చవలసి వచ్చెను [illegible] పోలీసులు కాల్చిరి. ప్రజలలో [illegible] పోలీసు ఆఫీసరులలో [illegible] గాయములు తగిలెను- (అ.ప్రె.)

పత్రికల బంధము

పాట్నానుండి వెలువడు 'సర్చలైట్' 'నవశక్తి' అను వార్తా పత్రికలు ప్రచురించరాదని దొరతనము వారు శాసించిరి- (అ.ప్రె)

నిమ్న జాతీయులకు అంబేద్కరుగారి కోరిక

[illegible]

జాతీయ ప్రార్థనాదినము

క్రొత్తఢిల్లీ, ఆగస్టు ౨౬

"యుద్ధవార్షిక జనోత్సవమును సామ్రాజ్యమందంతటను ఆచరించుచున్నారు-అట్లే భారతదేశమునకూడ యుద్ధతృతీయవార్షికదినమునకు సెప్టెంబరు ౩ వ తేదిని నిర్ణయింపబడినదిగావున భారతీయులందరు ఆరోజు జాతీయప్రార్థనదినముగా ఆచరింపవలెను" అని వైస్రాయిగారు కోరుచున్నారు- (అ.ప్రె.)

ప్రకటన

ఇందుమూలముగా అందరకు తెలియపరచుటయేమనగా, ఆత్రాఫ్‌బల్దా జిల్లా సర్ఫిఖాను యిలాకాలోనున్న శంకర్‌పల్లిస్టేషన్ గ్రామకాస్తవ్యుడగు మాపినతండ్రి బచ్చు అంతయ్యగారు యిప్పటికి షుమారు ౧౨ సంవత్సరము లక్రిందటమరణించియుండిరి. వారునూ మాతండ్రులు మేము సమిష్టికుటుంబముగాయుంటూయుంటిమి. ఇప్పటికిని మా ఆస్తి విభాగములుకాలేదు. యిట్టిస్థితిలో పైన చెప్పిన మాపినతండ్రి అంతయ్యగారిభార్యయగు శివమ్మగారు పైగ్రామములో మా అందరి జాయింటుహక్కు భుక్తములలోయున్న యిల్లు వ మడిగెను విక్రయించవలయునని ప్రయత్నముచేయుచున్నట్లు తెలియుచున్నది: కాని అట్లు అమ్ముటకు ఆమెగారికి యేమియుహక్కు లేదు. కనుక మాకు తెలియకుండా ఎవరునూ అయింటిని, మడిగెనుకొనుటగాని, రహిన్ వగైరాలు పెట్టినగాని తీసుకొనగూడదు. ఇందుకు వ్యతిరేకముగా ఎవరైనజోక్యము కలిగించుకొన్న యెడల అది చెల్లకపోవుటయేగాక, అందువల్లమాకగు నష్టకష్టములకు బాధ్యులు కాగలరు-

హాలుముకాం మందుముల } ఇట్లు
బచ్చు బలరామయ్య
వల్దు వీరన్న, బచ్చు మల్లయ్య,
వల్దు పాపయ్య, బచ్చు వీరయ్య
వల్దు రాజ వీరయ్య

ప్రకటన

హైదరాబాదు, సికాఫల్‌మండి యందలి మైలార్‌గూడ యందున్న జాబాయిల్లు నెం. 1476/A-7-A వార్డు (సర్వేనెం. 760) ను చెందిన సత్యనారాయణ వల్దు చెంచురామయ్య మాకు అమ్ముచున్నారుగనుక ఆయింటిపై ఎవరికిగాని ఏవిధమైనహక్కులున్న యెడల యీప్రకటన తేదినుండి 15 దినములలోగా యీ క్రిందిపతాకు వచ్చి మాతో తమవద్దనున్న రుజువుచేసికొని [illegible] పరిష్కారము చేసుకొనవలెను తరువాత [illegible] చెల్లనేరవు.

ఇట్లు
37-8-1942 [illegible] రామయ్య
4024 [illegible] సికింద్రాబాదు

ప్రత్యేక శిక్షలు

రాష్ట్రమందు ప్రవేశపెట్టబడినవి

హైదరాబాదు ప్రభుత్వము వారిట్లు [illegible] ప్రకటించిరి-

[illegible]

హైదరాబాదు రాష్ట్రము చుట్టును ఉండే బ్రిటిషిండియాలోని ఇంచుమించు అన్ని జిల్లాలలో [illegible] ప్రజలు తెలుసుకొనవలెను-

ముద్దుపేర్లు మార్చబడును

[illegible]

పత్రికల విలేఖకులపై జిన్నా గారి ఆగ్రహము

జిన్నా గారు ముస్లింలీగు కార్యసమితి ఈ నెల ౧౬వ తారీఖున బొంబాయిలో సమావేశమైనప్పుడు అధ్యక్షత వహించి ఉపన్యసించుచు కాంగ్రెసు నాయకులను ప్రభుత్వము వారు అరెస్టు చేసినందుకు విచారము తెలుపుట యేగాక అధికారులు ఆతని నిర్బంధములో [illegible] ఆశ్చర్యము తెలిపిరట. పాకిస్తాన్ ఇచ్చెదరని గ్యారంటీ నొసగుటకే గాక [illegible] కార్యసమితి ముస్లింలీగు ప్రతినిధులను [illegible] అంగీకరించిన నే గాని ముస్లింలీగు [illegible] యుద్ధకాలములో [illegible] పాల్గొనజాలదని మిస్టర్ జిన్నా గారు చెప్పిరట. కాని పత్రికా విలేఖకులు విచారణ చేయగా ముస్లింలీగు కార్యసమితిలో జిన్నా గారి [illegible] కాంగ్రెసు వారికి [illegible] ముస్లింలీగు అంగీకరించవలెనని [illegible] సభ్యులు [illegible] వారలపలుకుబడి [illegible] (శ్రీ సెప్టెంబర్) జర్నల్ లో తెలుపబడినది.

ఈ విధంగా కార్యసమితి సభ్యుల భిన్నాభిప్రాయములు జిన్నా గారి మనస్సునకు అసహ్యపరచి అక్కసుమునకు జిన్నా గారు [illegible] ఆగస్టు [illegible] పత్రికా విలేఖకులపై వెళ్ళగక్కిరని ఆ దేశపత్రికలో వ్రాయబడినది.

ఎప్పటివలెనే సభారంభమున కార్యసమితి ఆలోచన [illegible] పత్రికా విలేఖకులు జిన్నా గారియింటి యొక్క ప్రధాన [illegible] ఏదైన వార్త [illegible] అడిగిరట. ఆ విలేఖకులలో నొక [illegible] కార్యదర్శి గారి [illegible] జిన్నా గారు [illegible] కోపముతో అక్కడినుండి వెళ్ళిపొమ్మనెను. [illegible] విలేఖకులపై ఉరుకలిడి మీరందరును వెళ్ళిపొండి! మీరు పోనిచో నేను మిమ్ము నందరినికూడ అరెస్టు చేయించెదను, పిమ్మట జిన్నా గారు ప్రత్యేకముగ ఎవరిని గాని సంబోధించకుండ, "వీరలనందరిని అరెస్టు చేయించవలసినది" అనిరి. ఈ మాట చెప్పి జిన్నా గారు తన గదిలోకి పోయిరట.

సంయుక్త రాష్ట్ర ప్రభుత్వమువారి హెచ్చరిక

సంయుక్త రాష్ట్ర ప్రభుత్వమువారు ఆ రాష్ట్ర ప్రజలకు ఈ క్రింది విధముగ ఒక హెచ్చరికను చేసినారు.

ఈ రాష్ట్రములో టెలిగ్రాఫులను టెలిఫోనులను, రైల్వే బాటలను విచ్ఛిన్నము చేయు పనులు విజృంభించినవి. అందువల్ల ఈ రాష్ట్ర గవర్నరు ప్రజలకు కొన్ని విషయములను జ్ఞాపకము చేయదలచుచున్నారు. రైలు బాటలకు గాని, టెలిగ్రాఫులకు గాని లేక మరియే ప్రజాధనమునకు గాని హాని కలుగకుండ చేయు విషయంలో జిల్లా మేజిస్ట్రేటుకు గాని పోలీసు అధికారికి గాని సాయము చేయుట ప్రజలలో ప్రతివానికి శాసన ప్రకారము విధి. గ్రామాధికారులును, భూస్వాములును భూమిని [illegible] [illegible] సంగతిని గాని చేయదలచియున్న సంగతిని గాని సమీపమందే మేజిస్ట్రేటుకు గాని లేక పోలీసు స్టేషనుకు గాని తెలియజేయవలసిన విధి.

[illegible] సంయుక్త రాష్ట్ర మంతటికిని వర్తింపజేయబడినది. [illegible] మరణ [illegible] శిక్షలు విధించబడును [illegible] చేయవచ్చును.

"మరియు టెలిగ్రాఫు [illegible] టెలిఫోనులను [illegible] అరెస్టు చేసి శిక్షించుటకు తోడ్పడే సమాచారము ను తెలియజేయు ఎవరికి గాని రూ. ౧౦౦౦ల వరకు బహుమానమొసగబడునని గవర్నరు గారందరికిని తెలుపగోరుచున్నారు.

సింధురాష్ట్రములో పోలీసుల చర్యల విచారణ

సింధురాష్ట్రములో ఇటీవల అల్లరుల సమయములో పోలీసులు అత్యాచారములు చేసినారను ఆరోపణను విచారించుటకై సింధు ప్రభుత్వము వారు [illegible] జి-హెచ్-కె-ఆ గారిని నియోగించినారు.

కరాచిలోని వణిక్సంఘము వారే అనధికార విచారణను జరిపించుచున్నారు.

(యు-ప్రె)

ఒరిస్సా ప్రభుత్వమువారి హెచ్చరిక

ఒరిస్సా ప్రభుత్వమువారు ఈ క్రింది హెచ్చరిక చేసినారు:

పోయిన వారంలో భారతదేశములో అనేక భాగములలో కుంటరి చర్యలు, ఆస్తుల విధ్వంసములు ముఖ్యావసరములైన రైలు బాటలు తంతితీగలు మున్నగు వాటి విచ్ఛేదము విజృంభించినవి. ఆలిండియా కాంగ్రెసు కమిటీ వారి తీర్మానము [illegible] ఒరిస్సా రాష్ట్రమునందు అట్టివి ఇంకను జరుగలేదు. [illegible] ఈ రాష్ట్రమునకు కూడ వ్యాపించవచ్చునని పోయిన రెండు మూడు రోజులలో సూచనలు పడినవి. అట్టి అల్లరులు జరుగకుండ చేయుటకు [illegible] సాధనములన్నిటిని ఉపయోగించుకొనుటకు ప్రభుత్వము వారు వెనుదీయరు. ఒరిస్సా రక్షణను గాని యుద్ధము సాగించుటను గాని అటంకము కలిగించు నేరములను చేటివిగా చేసినచో, ప్రభుత్వము వారు అట్టి నేరములు జరిగే ప్రాంతము నందలి నివాసులపై సమిష్టి జుల్మానా విధించుటకు అధికారము నొసగు శాసనభాగములను సంపూర్తిగా ఉపయోగించగలరు.

కాంగ్రెసు తీర్మానమునకు ప్రభుత్వ వ్యాఖ్య

గాంధిమహాత్ముని ఆక్షేపణ

క్రొత్తఢిల్లీ, ఆగస్టు ౨౫

ఆలిండియా కాంగ్రెసు కమిటీ వారు ఆగస్టు ౮వ తేదిన బొంబాయిలో తమ తీర్మానమును ఆమోదించుటయు, దానికి పూర్వము కార్యసమితివారు తీర్మానము గావించుటయు జరిగిన వెంటనే వైస్రాయి గారికిని గాంధిమహాత్మునికిని ఉత్తర ప్రత్యుత్తరములు జరిగినట్లు తెలియుచున్నది.

కాంగ్రెసు తీర్మానము విషయములో వైస్రాయి గారి కార్యాలోచన సభ చేసిన తీర్మానమందలి కొన్ని అంశములు సరికాదని మహాత్ముడు తెలిపియుండెను. కాని మహాత్ముని వివరణతో ఏకీభవించనని వైస్రాయి గారి యొద్దనుండి ప్రత్యుత్తరము వచ్చెను.

(అ-ప్రె)

"హరిజన్" ఆఫీసుకు సీలు

బొంబాయి, ఆగస్టు ౨౨

హరిజన్, హరిజనసేవక్, హరిజనబంధు అను ఇంగ్లీషు, హిందీ, గుజరాతీ పత్రికల ప్రచురణను నిషేధించుచు నవజీవన్ ముద్రణాలయమును స్వాధీన పరచుకొనవలసినదిగా బొంబాయి ప్రభుత్వమువారు అహమ్మదాబాదు జిల్లా మేజిస్ట్రేటుకు ఉత్తరువు జారీ చేసినట్లు బొంబాయి ప్రచురణ శాఖాధికారి ప్రకటించెను. ఈ నిషేధమునకు కారణము ఆగస్టు ౧౬వ తేదినాటి హరిజన్ లో శాసనోల్లంఘనోద్యమమును గురించి కొన్ని ఆక్షేపణీయములగు వ్యాసములు ప్రకటించుటయని తెలుపబడినది.

అహమ్మదాబాదు, ఆగస్టు ౨౨

గాంధిమహాత్ముని హరిజన్, అందుకు సంబంధించిన వారపత్రికలు అచ్చువేయు నవజీవన్ ముద్రణాలయమును పోలీసువారు సోదాచేసి వారపత్రికల పాతసంచికలను స్వాధీనము చేసుకొని, తాళము వేసి సీలు చేసిరి. —అ-ప్రె.

పిశాచ గ్రహబాధలు

స్త్రీలకు, పిల్లలకు, పట్టుకున్న పిశాచ బాల గ్రహరాక్షస [illegible] గ్రహ బాధలు [illegible] అనేక బాధలు [illegible] మరియు [illegible] దేవతా మంత్రములచే [illegible] సంతానము గల్గుటకు, [illegible] చనిపోవుచున్న [illegible] గర్భము నిలుచుటకు, మరి మారి మంత్రించు [illegible] కట్టబడును. క్రొత్తగా [illegible] ౨౦గా [illegible] ప్రవేశించిన గ్రహదేవతలు [illegible] పిచ్చి [illegible] మంత్రములు ఉపదేశించబడును. పురశ్చర్య [illegible] మహాలక్ష్మి మహాకాళి [illegible] పంచముఖవీరాంజనేయ మహా మంత్రము [illegible] దంపతులు [illegible] ఉపదేశించబడును. జవాబునకు బిళ్లలు పంపవలెను.

మళయాళ మహా మంత్రాలయము

మలక్ పేట ౨౫౨. బి. క్లాస.

[illegible] హైదరాబాదు.

భారతదేశానికి చైనీయ సేనా నాయకుని రాక

చుంగ్ కింగ్, ఆగస్టు ౨౩

బర్మా యుద్ధసమయములో అక్కడ జపానీయులతో పోరాడుటకై పోయియుండిన చైనీయ సేనానాయకుడైన జనరల్ ట్యూలీ గారు తమసేవలు చేసియుండినందున చైనా ప్రభుత్వమువారు [illegible] ఇటీవల చుంగ్ కింగ్ కు పోయియుండిరి. వారు వచ్చే వారములో ఇండియాకు రానున్నారని "సెంట్రల్ హెరాల్డు" అను పత్రికలో వ్రాయబడినది.

చైనాలో యెల్లోనది ప్రవాహోపద్రవము

చైనాలో యెల్లోనది ప్రవాహము హెచ్చిగట్లను పొంగిపొరలుచున్నది. దానివల్ల ౨,౦౦,౦౦౦ మంది చైనీయులు [illegible] చేతులలో చిక్కుకొనియున్నారు.

పల్లె ప్రజల పాట్లు

మెదకు జిల్లా అందోలు తాలూకా కు చేరిన [illegible] గ్రామపల్లి నుండి ఒక విలేఖకుడు తమ గ్రామవాసుల అసౌకర్యములను గూర్చి ఈ క్రింది విధముగ తెలుపుచున్నాడు.

౧. "మా గ్రామములో మృగశిరలో నాలుగు చినుకులు రాలినవి. అదృష్టము కూడదంతే. పునర్వసులో ఆమాత్రపు చినుకు పాటుకూడ శూన్యమయినది. ఊడ్చిన పునాసపైరులు పసచెడినవి. చెరువుల లోనికి నీరు లేదు. ఇంతవరకు ఉండున్న మా పాలకా లనుగడచిపోయెను. ఇక మిగిలిన మా పొట్టలను ఆలికినను నిష్ఫలమే. ఇప్పటికే గ్రామములో పలువురు కూలి కొరకు [illegible] పొట్టచేతబట్టుకొని పోయిరి. [illegible] ప్రజలు [illegible] ప్రభుత్వము [illegible] సహాయము చేయుటలేదు."

౨. "పశువులకు మేతలేదు. ఇట్టి విషమ కాలములో పశువులకు జాడ్యము ఆరంభమైనది. ఇప్పటికి సుమారు ౭౦ పశువులు చచ్చినవి. మరికొన్ని సిద్ధముగానున్నవి. ఇట్టి సమయములో ప్రజలు [illegible] దేవుడా! అని మొఖములు కప్పుకొని యేడ్చుచున్నారు. విద్యలేని ప్రజలు సోదె వారలవద్దకు వెళ్ళి ఏదో దేవరకు [illegible] తెలుసుకొని గొర్రెలను, మేకలను, కోళ్లను బలియిచ్చి దేవరను పాగడుచున్నారు. కాని యెంత చేసినను వ్యాధులు తగ్గలేదు. వీరలకు సర్కారువారి పశువుల డాక్టరు దగ్గరకుపోయి సహాయముకోరగా డాక్టరు గారు పరిస్థితులను కన్నులారచూచియు తమ యొద్దనుండు మందులేవని చెప్పిరి."

౩. ఇక ఇక్కడి హరిజనుల ఆపదలు అతి దుఃఖకరములు. వారికి త్రాగు నీటి వసతి యేమియు లేదు. వారి వాడలో ఒక్క బావి కూడ లేదు. ఊరబావి కడకు వారిని చేరనీయరు. చాల దూరమున గల చెరువులనుండి వారు నీరు తెచ్చుకొందురు. కాని అవి మంచినీళ్ళు కావు. అన్ని రకముల మురికి అందులో చేరి మలినమై యుండును. ఇక్కడ పని చేయు [illegible] గారు [illegible] వారితో ఈ విషయమై మనవి చేయగా వారు ప్రభుత్వపక్షమున బావి త్రవ్వింపవీలు కాదని త్రోసిపుచ్చిరి. అందుపై హరిజనులు "మా గతి యింతేనా?" అని వాపోవుచున్నారు. ఎవరయిన పరోపకారబుద్ధిగల మహనీయులు ఈ బీదలకు సహాయపడి సార్థక్యము చేయుదురు గాక!

౪. గ్రామ పారిశుద్ధ్యము సర్వశూన్యముగ నున్నది. వర్షకాలమున ఈ గ్రామమును ప్రత్యక్షనరకము. [illegible] బాటలలోని బొందలలో నీరు నిలిచి ప్రబలి [illegible] బయలుదేరి వ్యాధులను పంచి పెట్టుచున్నవి. వీనివలన వ్యాపించు దుర్గంధము చెప్ప మితిలేదు.

౫. [illegible] ఈ గ్రామమునకు [illegible] గ్రామస్థులకు [illegible] వచ్చుటకు [illegible] మితిమీరిన [illegible] [illegible] సహాయము చేయుదురుగాక!

ఇట్లు,

ఒక రైతు

పునాసపైర్ల దుస్థితి, పశువుల నష్టము

[స్వ-వి-] సిరిసిల్ల ౧౬-౧౧-౫౧ ఫ-

మెదకుజిల్లా, కరీంనగరము జిల్లాలు పర్యటన చేసితిని- అంతట నుకితీపు తోంచు

పునాస

పునాసపైర్లలో ముఖ్యమైనవి మొక్కజొన్న పచ్చజొన్న ఈ రెండుపైరు కర్కటమాసమంత మునురుపెట్టుటవల్ల చాలపట్టి ఎర్రబారి పేదంత పెరిగినవి- పెసరపురుగుతిని పోగమిగిలిన పైరు బాగుగ లేయున్నవి-

మాగాణి

మృగశిర్తి మొదటి పాదమువరకు చెర్వుకుంటలకొన్ని పూర్తిగ కొన్ని సగము నిండినవి- మృగశిర్తిలో మాపెరుగని మానదే పండును-" అనువాదము. చాలమంది పైరుమాత్రం భయాని అలికినారు-

కాలువల్లపునాసను చెడగొట్టి అలికున్నారు-

ఆసగానుతాలూకాలోని కోమరవెల్లి అయినాపురము ముచ్చాల గౌరాయపల్లి గ్రామాలలో చెర్లలో నీరు రాలేదు- అలికిపోటల ద్వారా సేద్యము చేయుచున్నారు- కోమరవెల్లిలో నల్లరోగముచేత వ్యవసాయపశువులు చచ్చుచున్నవి-

సిద్దిపేట తాలూకాలోని దుబ్బాక గ్రామములో పునాసలన్ని చెడగొట్టుచున్నారు- విత్తనాలు ఎలుకలు తినేసినవి. నువ్వులు ఆలు కుదుకునకుంటున్నారు- ఇదే గ్రామములో కత్తెరతల్ల వదారు గుంటలనువ్వులు మరణించిరి-

సిరిసిల్లతాలూకాలో అనంతారము గ్రామములో మూడునెలలనుంచి ౩౦౦ పశువులు చచ్చినవి. ఇంక చచ్చుచుండున్నవి. వైద్యసహాయము లేదు-

......

ఎల్లారెడ్డిగారి కేసు,

(స్వ-వి-) హైదరాబాదు ౧౪-౧౧-౫౧ ఫ.

శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారిపై సిరిసిల్ల పోలీసులు హైదరాబాదు రక్షణ నూత్రము ౨౦ ప్రకారము నేరారోపణ చేసి సిరిసిల్ల న్యాయస్థానములో కేసుపెట్టిరి- సిరిసిల్ల న్యాయాధిపతి రెండు వందల రూపాయల జరిమాన ఒక సంవత్సరము కఠినశిక్ష విధించియుండిరి- వరంగల్ సెషన్సులో మరాఠా చేయగా ఆరు నెలల శిక్ష మాత్రమే స్థిరపరచిరి- ఉన్నత న్యాయస్థానములో కేసు కేసు చేయుచుండెను-మరల ౨౫ తేదీకి మార్చబడెను- శ్రీ రెడ్డిగారు అనారోగ్యముగ నున్నారు. ౧౩ మెహరు నుంచి రోజా రూపాయి భోజనమునకు ఇచ్చుచున్నారు-

---

పంట లెండుచున్నవి

శంకరంపేట, ౧౩-౧౧-౫౧ఫ.

ఈ సంవత్సరము వల అందోల్ తాలూకా మొత్తము పైనవర్షాకాలము ప్రారంభమునట్లే దక్షిణ ద్విదర్శ ముకురినవంను వధూమిను చాలా లేకుండగ కట్టకలిపెత్తబడెను- అది రైతుల కాభావనకమయ్యెను- గోరుటకు నీరు లేక అల్లాడుచున్న ప్రాణికోటికి కవాటారముయ్యెను- కానివర్షాకాలపు తుదికార్తె (మఖ)యును సమాప్తి కొందనున్నది- కానిఇంతవరకు చెర్వులలో నీరురాలేదు- ఈ కార్తెలో వర్షించకున్న సస్యములు ఫలించుటటుండ సతీరముగా నుండుటకూడా అసంభవముగనున్నది-

మా తాలూకా యందలి యించుమించు అన్ని గ్రామములలో ఒక మాసమునుండి పశువులకు తరశేచినది- ప్రతి గామంలో నూరు సంఖ్యలో పశువులు రోగముల కుగురై మరణించినవి- ఇందులో యెనుములె ఎక్కువ నాశనమైనవి- ప్రభుత్వమునుండి ఔషధము అందుబాటులో లేదు-

---

ప్రాథమిక పాఠశాల కావలెను

గుండెపూడి, ౧౦-౧౧ ౫౧ ఫ:

ఈ గ్రామము మధిర తాలూకాలోనిది. గృహసంఖ్య ౧౦౦ వరకున్నది- ఇచ్చటటపాలు లేవు- ప్రశాంత (భాస్కి) పాఠశాలమాత్రము పాఠశాలను పెట్టి దానిని రద్దు వ్యయాంధరించలేక రైతుల ప్రాథమిక పాఠశాల నిమిత్తమై విద్యాశాఖ వారికినిలోకల్ ఫండువారికిని అనేక విజ్ఞప్తులు రిజిస్టరు చేసియుండిరి- కాని నాల్గు ఆయిదు నెలల క్రిందట లోకల్ ఫండుమహాల నుండి విద్యాశాఖవారికి ప్రాథమిక పాఠశాలవిషయమై విచారించుటకు గాను తెల్పితిమని ప్రత్యుత్తరము వచ్చినది- మరల యింతవరకు ఏమియు విచారించలేదు-

దేశోద్ధారక గ్రంథమండలి

(స్వ-వి-) కల్వకుర్తి, ౧౪-౧౦-౫౧ఫ

ఈ గ్రంథమండలి మూడు మాసములనుండి శ్రీయుత యల్ల-రామారెడ్డి భయిరాపురంగారి కార్యదర్శిత్వమున నిరాటంకముగా జరుగుచున్నది వీరు కల్వకుర్తి స్థానికులగాక పోయినను మిగుల శ్రమతో ఈ గ్రంథాలయమును స్థాపించి చందాలు సేకరించి వార్తాపత్రికలు, పుస్తకములు తెప్పించి బీదసాదలకు మంచి అవకాశము కలుగజేసినారు- స్థానికులుకూడా తోడ్పడి చందాలు మొదలగునవి సేకరించిన ఈ గ్రంథాలయము వృద్ధిపొందుననుటలో సందియము లేదు.

ముస్తాబాదవిశేషాలు

(స్వ-వి) ముస్తాబాదు ౧౨-౧౧-౫౧

వెట్టిచాకిరి పోయినది

ముస్తాబాదు గ్రామం సిరిసిల్ల తాలూకాలో చేరినది-అన్ని పనులవారిని వెట్టినిర్మూలమైనది- ఒక చాకలివాండ్లు పూర్వము లోకరు పోలీసు నాకా ప్రతి దినము పూర్వము కుండ నీళ్లు తెచ్చిపెట్టుచుండిరి- ౧౦-౧౧-౫౧నాడు ఒక చాకలవాయిగాన్ని కొట్టెనిరియును అంతకుముందే చాకలవారమిని తిట్టెనవియు చాకలవారు వెట్టి మానుకొనిరి-

కాగితపరిశ్రమ చాలబాగుగా నడచుచున్నది. దినదినము సన్నని కాగితాలు తయారగుచున్నవి- శ్రీ- ఎం-ఎల్-రాజలింగంగారు కొమిస్టు స్యాప్ ఇంకు తయారుచేసినారు-ఊటకలాలకు అత్యంత ఉపయోగకరమైనవి- విద్యార్థులకు బాటిల్-అభిలాషులు కొనివాడుచున్నారు.

సహకారసంఘము స్థాపింపబడినది- ౨ క్రొత్త ధాన్యమునిలువకు వచ్చినది-అన్నం వెంకట రెడ్డి దొరగారు అధ్యక్షులు కందనా రాయణగుప్త మాలీ పటేలు కార్యదర్శి సభ్యులు 3. అన్నం చిరాజరెడ్డిగారు ౨-లో కిష్టయ్యగారు పురోహితులు. 3-ఎం-ఎస్-రాజలింగం బి-ఎస్-సి-గారు సావుకారులయినందున బీదజనులు పెక్కుండ్రు ధాన్యపు అప్పుతీసుకుంటున్నారు- ప్రతి గ్రామములో ఇట్టి సంఘాలు అత్యవసరము-

---

ధర్మశాలలగతి

(స్వ-వి-) మహబూబునగరు ౧౪-౧౧-౫౧ఫ-

గ్రామమధ్యలోనున్న ధర్మశాల శిథిలావస్థలో నుండెను అట్టిదానిని పరిశీలించిన బాటసారులకు ప్రయాణీకులకు నా చుకొనుటకు పెంపుదిక్కుడిది- కాని స్థానిక సాహుకార్లు ఒక హిందూ సాయనిపట్టుకొని చందాలు సేకరించి దానిలో దేవాలయము నిర్మాణము చేస్తామని చెప్పి గోడలు భూమిసుట్టుముచేసి రెండు మందిరాలు కాతిగోడలు తయారుచేసినారు. ఇంకనూ ఏలాటినిర్మాణము లేదు- ఈ ధర్మశాల గతి ఈ రీతి గా నుంది

తూర్పు కమాను యొద్ద పాతబందోబస్తు కచేరీ యున్నది- ఈ కచేరి పూర్వము వానుకవారలయొనన సంబంధించియున్న భూమిలో నే కట్టబడినది- కొవున దేవాలయము క్రింది ధర్మశాల గానేర్పాటుచేయుటకు ప్రజలదిక్కునుండి పూర్వ ప్రభుగట్టాచా పిచుము విసతిపత్రము పెట్టుకొని తగుచర్య తీసుకొనగ మొన్న నా లెహాఖామత్ నుండి యాస్థలము దేవాలయమునకు యిచ్చివేయు నట్లును, సంవత్సరములో నీ ధర్మశాల నిర్మాణము చేయనియెడల ప్రభుత్వ స్వాధీనమగునట్లును కా రువచ్చినది లోకల్ ఫండువారుతమ స్వాధీనములో తీసికొని ప్రజా స్వాధీనము చేయవలసియుండును- దానికిగాను శ్రీ యం-నారాయణరావుగారు లోకల్ గారిసేమునను రావలసినట్లు గా కోరవచ్చును- మొదటినెర్మశాల గతిగాకుండా మంచి అవకాశము లోలాభము పొంది ప్రభుత్వము నుండి ఈయబడిన ఈ కచేరిని బాగుగానిర్మాణము చేసి ధర్మశాలగా మార్చి ప్రయాణీకులకు సౌకర్యము గలుగ చేయుట మంచిది.

---

౧౦౦ పశువులు మరణించినవి

బ్రాహ్మణపల్లి ౧౩-౧౧-౫౧.

హైదరాబాదుభువనగిరితాలూకాలోని గ్రామము. యాదగిరిగుట్టకు రెండుమైళ్ళదూరములో నున్నది. ఇక్కడ ఒక మాసమునుండి పశువులకు పెద్ద సొప్పులనే వ్యాధి సంభవించినది- ఇట్టివ్యాధి సంభవించినప్పుడు పశువులు మేత మేయక మలమూత్రములు రక్తపునీటిగ వెడలుచు మరణించును. ఇంతవరకు దాదాపు నందపశువులు మరణించినవి. ఇందులో ఎక్కువనరిఖ్య దున్నలు బర్రెలు మాత్రము చచ్చినవి. టీకాదారీచేయబడ మరణించినవి- పునాసపైర్లు అధిక వర్షముల చే యెండిపోయినవి-ఇంతవరకు పశువ్యాధి యేలాటి చికిత్స చేయకపోయిరి. అడిఓ శక్తిమాయనియు దానికి సరైన చికిత్స చేసిన మరింత హెచ్చుగునని మూఢవిశ్వాసులైన రైతులు ఊరకున్నారు-

బ్రాహ్మణపల్లి అను గ్రామములో మరిపరిసర గ్రామాదులలో రైతులవద్ద విత్తనపు ధనములు లేక సాహుకార్ల వద్ద వాగులపై తెచ్చి ఆమడము చేసిరి. అందులో కొన్ని పారకముదములు పుటచే మొలకలేదు మొలచినచేను చీడపురుగు కొరికినది యిప్పుడు మళ్ళీ వేయుటకు విత్తనములు దొరకక రైతులు అల్లాడుచున్నారు-

---

హరిజనవాడను లిల్లిగారు దర్శించుట

ఖమ్మంమెట్టు ౨౧-౮-౪౨

రెవెన్యూ సెక్రెటరీ అయిన మిస్టర్ లిల్లి గారు పర్యటన చేయుచు హరిజనవాడలో ప్రవేశించినారు అప్పుడు హరిజనులు స్థానిక అధికారుల తమపైమున్న జరుపపోవు చర్యలను గురించి అక్కడి నుంచి తప్పింపవలసిన ... విజ్ఞప్తిపెట్టుకొనిరి-

దానిమీదలిల్లీ గారు స్థానికాధికారులను మీరు యీ హరిజనుల ప్రతిఫలము యిస్తారా అనిఅడిగిరి- వారు స్వతంత్రులు ... ప్రతిఫలము ఇత్తుమనిరి-

తరువాత కేంద్రమునకు కూడా వారికి ... వారికలుగు యిబ్బందులను గురించి సవిస్తరముగా మనవిచేసితిరి దానిమీద తగువిచారించెదనని చెప్పి వెళ్ళిపోయిరి-యిప్పటికైనను స్థానికాధికారులు ... వారికి ప్రాణనష్టములు విస్తరముగా తెలుపుకొని ప్రయుక్తముచే యుమునని ఆశిస్తున్నాను-

ఇట్లు

చిర్రావూరి లక్ష్మీనరసయ్య

తాలుకా సంఘ కార్యదర్శి

మద్రాసు ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, ఆగష్టు ౧౯-

మద్రాసు ప్రభుత్వము ఈ క్రింది ప్రకటనను గావించినారు-

"ఈ మధ్యన జరిగిన కొన్ని దౌర్జన్యచర్యలను అణచుటకు ప్రభుత్వాధికారులను సర్వవిధముల ఉపయోగించి అంతిమశిక్షలు విధించుచున్నారు ప్రభుత్వాధికారులకు, టెలిగ్రాఫ్ టెలిఫోను ... కలిగినప్పుడు ... యుండవలెను. యుద్ధకాలాసనముల జిల్లా మేజిస్ట్రేటులకు గొప్ప అధికారములను ... కానలేవని ఉత్తరువులు ఇవ్వబడినవి. మామూలుగా ... కొన్ని నేరములకు మరణదండన, కొరడాదెబ్బలశిక్ష విధించుటకు ఏర్పాటులు చేయబడినవి. భారతదేశ రక్షణ నిబంధనల ప్రకారం దైర్యాలు ... పేరుపైనను ప్రభుత్వ ఆస్తిపైనను జరుపు దాడులు ఈ నేరములే ...

హైదరాబాదు నగరములో గోధుమలు ... తక్కువ సరఫరా ... గోధుమలు ... వారి వద్ద గోధుమలను ... కొరకు ... 3 ఏండ్లకు ... విధించుచున్నారు-

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర శ్రావణ బ॥ ౧ గురువారము

ఎందుకీ ధరల నిరోధము?

బ్రిటిషిండియాలో మొదలైనది. అందుచేత దేశసంస్థానాలలో తప్పిందికాదు. ఇప్పుడు హిందూస్థానము దేశములలో చూచినను ధరలనిరోధము (కంట్రోల్) అగుచున్నది ఏవస్తువుల ధరలు నిరోధింపబడుచున్నవి? విశేషముగా తిండిధాన్యాలకే యీఅవస్థ వచ్చినవి. ఆనిరోధము కూడా సామాన్యనిరోధము కాదు. నిర్ణీతధరలకంటె ఎక్కువ అమ్మేవర్తకులకు మూడేండ్లవరకు జెయిలుశిక్ష! అశకువాతే మొదటికే మోసంవచ్చే వ్యాపారం ఇది. జర్మనాతో మాత్రమే యీ ఆగ్రహ చారంపోదు. జెయిలుశిక్ష, అవమానం, ద్రవ్యనష్టం, వ్యాపారనష్టం. ఎన్నంటే అన్ని నష్టాలు-ఇంత కాఠిన్యముగా శాసించుటయెందుకు? పాపం ప్రభుత్వము వారికి ప్రజలపై దయలేదని మొవరైనా అంటారా? ధరలుపెరిగితే తిండిధాన్యం లభించేది కష్టం. బీదసాదలు నష్టకష్టాలకులోనౌతారు అనియే ఆలోచించి యుంటారు. ఇంకమతప్పమాకు ఇతరకారణం కనబడుటలేదు. అయితే యీతర్కం సరిగా ఉన్నదా? ఈధరలు అంతవిపరీతంగా పెరిగిపోయి ఆర్థిక సాంఘిక పరిస్థితులంతకలక్రిందులయ్యేటట్లుగా పరిణమించినదా?

ఇదివరలో కొన్నిమాసాల క్రింద మేమి దేవిషయముపై అభిప్రాయమిచ్చియుంటిమి. ఇంతలోనే మాఅభిప్రాయములో మార్పుకావలసి వచ్చినది! ఎందుకంటారా? చూడండి దినదినము ఈ సమస్యపై వచ్చే ఆజ్ఞలను. అవికఠినముగాఉన్నవి. పైగా రైతులకు సంపూర్ణముగా నష్టకారకములు మరియు ఎవరిమేలుకొరకని అంటున్నారో వారికి మేలుకల్గుట కానరాదు. మొత్తము భారత దేశములో తిండిధాన్యానికి రేషనింగు (సెలవు చిట్టీలిచ్చేపద్ధతి) హైద్రాబాదు నగరములో ప్రారంభమైనది. ఎందుకో గోధుమలు దేశములో కరువైనవి. ఎందుకైనవో ప్రభుత్వము వారు విచారించియుంటారు. ఆకారణమేమో మాకు స్పష్టముగా తెలియదు. కరువులవల్లనే యీస్థితి యేర్పడిందా అంటే భారత దేశములో ఇతర ప్రాంతాలలో కరువు లేకుండెనా? అక్కడ కెందుకు రేషనింగు కాలేదు. అక్కడ కాలంబొగా అయిందంటే అక్కడినుండి పహజంగా ఇక్కడికి దిగుమతి అవుతూఉండెను. మరికరువువస్తే ఒక్క గోధుములకే వచ్చెనా? వేరేధాన్యాలకు రాలేదా? మరి యిటీవలనే ఒకఆజ్ఞ అయింది-గోధుముల నుసర్కారీ లేకతనుజ్ఞపొందిన దుకాణాలలో తప్ప అది మునిర్ణీతధరలకు తప్ప యితరులెవ్వరున్నూ అమ్మకూడదు అమ్మితే మూడేండ్లవరకు జెయిలుశిక్ష అని శాసించినారు- ఇదిరైతులకు చాలానష్టకారి- ముందు రానున్న ఉత్తరహస్తకార్తులలో మరాట్వాడాకర్ణాటకభూములలో గోధుమలను రైతులెక్కువగా వేయదలచియుండిరి- హైద్రాబాదులో గోధుమలకరువున్నది- గోధుమలెక్కువ వేసుకొంటే నాలుగురూకలెక్కువ దొరుకుతవి- ప్రత్తి పొగాకుతగ్గించి గోధుమలనువేయుదామనుకొన్న రైతులకుతటాలున ఈయాజ్ఞకర్రెముచరలె నోరుపట్టుకొన్నది- రాష్ట్రమంతటను ప్రతితాలూకాలో సర్కారీదుకాణాలుకాని వానిసెలవుపొందినదుకాణాలుకాని ఉన్నవో లేవో ఉంటేవారు రైతులవద్దకు వెళ్ళివ్యాపారాలు చేయుదురో లేదో, చేసినధరల నిరోధమువలన వారికి మంచిధరలభించునో లేదో. ఇన్నిగొల్లలనుమానాలకు రైతులులోనై అయితే గోధుమ లెందుకు వేసుకోవలెను అనేతర్కంలోనికి వచ్చినారు- ఇది రాష్ట్రమందలి తిండిధాన్యము లఉత్పత్తికినష్టహేతువు-

కంట్రోల్ఉంటే గొడ్డుకష్టముచేసి అదరికంటేమెక్కువ పన్నులిచ్చి ప్రభుత్వాన్ని దేశాన్ని పోషించే రైతువర్గానికి నష్టము కలిగేటట్లుగా ధరలకంట్రోలుపెట్టుటయేల? ధరలను వానిసహజపద్ధతిపై పెరుగనియ్య రాదా? ఎక్కువధరలైతే ఆవస్తువును ప్రజలు కొనరు. కొననప్పుడు ధరలుమరలపడిపోవును. మరియితరవస్తువులకంట్రోలుపెట్టలేదు. సాధారణముగా ౧రూపాయిాల జొన్నలధరఉంటే యిప్పుడు ౧౨ రూ॥ అయినది ౧౫ రూ॥ బియ్యము ఇప్పుడు ౨౭ రూ॥ అయినది. అనగా ఒకటికి ఒకటిన్నర వరకు పెరిగిందనుకు. ప్రభుత్వము వారు ఇతరవస్తువులకు కంట్రోలు పెట్టలేదని మేమనము. అగ్గిపెట్టెలకు, మందులకు, కంట్రోలుపెట్టినారు. కాని బట్టలకు పెట్టినట్లు వినలేదు. బట్టలమిల్లులవారు ఇప్పుడు అయిదంతల లాభము పొందుచున్నారు. బట్టలధరలు మూడంతలకు పైగా పెరిగినవి- ఇనుముధర విపరీతముగా బహుశా ఆరంతలవరకు పెరిగినది- అద్దములు, కాగితాలు, లోహము- బంగారు, క్రోకరీసామానులు, ఏవైనా సరే అన్నియు అయిదంతలు ఆరంతల వరకుకూడా పెరిగినవి- రైతులు బట్టలు కట్టరా? వారికి ఇనుము అవసరములేదా? ఈరెండును వారికి ప్రధానమైనవేకదా? వీటికెందుకు కంట్రోలులేదు.

మరి తిండిధాన్యాల ధరలుమాత్రమే యంత విపరీతముగా పెరిగినవి. ప్రజల జ్ఞాపకశక్తి తక్కువైనదా? కాస్త గత యుద్ధకాలమందును తర్వాత ఏడెనిమిదేండ్లలోను వర్తించిన ధరలను గమనింపుడు. వారిజ్ఞాపకార్థమై కాళయుక్తి నామ సంవత్సరములో అనగా ౨౫ ఏండ్లక్రింద ఎట్టిధరలుండెనో యీ క్రింద తెలుపుచున్నాము.

౧౯౧౮ లో ధరలు

కాంబోడియా ప్రత్తి కండ్లము ౨౫ రూ॥

పొగాకు రూ. ౨౦౦నుండి ౨౫౦ వరకు

పుట్టి ౧కి —

నీలి మణుము ౧కి ౧౨౦రూ॥

గోధుమలు ౫౦రూ॥ పల్లా ౧కి

జొన్నలు ౨౫రూ॥ „

బియ్యము ౪౦నుండి ౫౫రూ॥ పం॥కు

మిరపకాయలు రూ॥ ౨౦౦నుండి ౨౫౦

పుట్టికి

నిలివిత్తనములు రూ. ౭౫ పుట్టి ౧కి

వేరుసెనగ ౪౫రూ॥ మణుము ౧కి

ఇప్పటిధరలు

కాంబోడియాప్రత్తి కండ్లము ౧౨౦,

నుండి ౧౩౦ రూ॥

పొగాకు పుట్టి౧కి ౭౦నుండి ౮౦ రు.

నీలి మణుము ౧కి ౫౦-౬౦ „

గోధుమలు పల్లా౧కి రు. ౩౦

జొన్నలు „ „ ౧౫

బియ్యము „ „ ౨౫

మిరపకాయలు పుట్టి౧కి రు. ౧౦౦

నిలివిత్తనములు పుట్టి౧కి ౭౫

వేరుసెనగ మణుము ౧కి ౧౦-౧౨

ఇది మొన్నటివరకు ౦-౧౪-౦- వరకే

పైధరలన్నియు కల్లాముధరలు. ౨౫ ఏండ్లనాడు అంతటి విపరీతపుధరలుండిన కంట్రోలెందుకుపెట్టలేదు- జొన్నలకు బియ్యానికి కొన్నాళ్లు కొద్దిగా కంట్రోలుండెను. ఇప్పుడు ధరలంతగా హెచ్చనేలేదే-కంట్రోలెందుకు పెట్టవలెను. నిత్యదారిద్ర్యములో ఉండే రైతులకు గతరెండేండ్లలో కరువేసంప్రాప్తమయ్యెను. మేతలేక పశువులు వేసవేలుచచ్చెను. ఈయేడు రోగాలతో వేలకొలది పశువులు చస్తున్నవని వార్తలు వచ్చుచున్నవి. మరి అతివృష్టివలన వచ్చినకరువు కొన్నితావుల, అనావృష్టివలన మరికొన్నితావుల పంటలు చెడిపోవుచున్నవనియు తెలియవచ్చుచున్నది. ఈసమయములో రైతులకు కొంత యెక్కువగా డబ్బు వారి జేబులలోనికి (వారికి జేబులుకూడా లేవు) గొంగళ్లలోనికి వచ్చినదేమాయె! ఏమిలక్ష్మీ ప్రమాదమున్నది. భూమిపన్నురూపముగా పూర్తిగా రైతులేనచ్చుకొనుచున్నారు. కరోడ్గిరిరూపముగా సగమువరకు రైతులేయిచ్చుకొనుచున్నారు. కల్లుసారాయి త్రాగి సగమువంతైనా రైతులేసమర్పించుకొనుచున్నారు. ఇంక ఇతరవిధములగు సమర్పణలను వదలండి. ఈ మూడింటిని లెక్కించితే ఈరాష్ట్రములోని ౧౦కోట్ల ఆదాయములో ౭ కోట్లయినా రైతులనుండి వసూలగుచున్నదన్న కించిత్తుకూడా అతిశయోక్తిలేదు. ధాన్యాల ధరలు అర్థశాస్త్రరీత్యా ౨౫ఏండ్ల కొకమారు ఒక "సైకిల్" తిరుగుదురూపాన పెరుగుచుండును, ఇప్పుడట్టి వ్యాపారపు (సైకిల్) భ్రమణము మరలవచ్చింది వచ్చినప్పుడే ఈకంట్రోల్ వచ్చికూర్చున్నది. రైతుల కిదినష్టకారిఅని మేము అభిప్రాయపడుచున్నాము. రైతులదృష్టితో మొట్టమొదట. పరికించుట చాలా అవసరము. కంట్రోలు పెట్టుతారా ధాన్యమున కేమోకాదుఉందో అన్నింటికిని ఆ కంట్రోలు పెట్టండి. లేనా అన్నింటికిని తీసివేయండి అని మేము మనవిచేసుకొనుచున్నాము. మాఅభిప్రాయం పొరపాటుఅంటారా! నిరూపింపతే తప్పుదిద్దుకొనుటకు సర్వదా సంసిద్ధులమైయున్నామనియు మనవి చేసుకొనుచున్నాము.

• విజ్ఞాన వర్ధని. •

• తూర్పునాటి గాడిద

బాబిలోనియాకు తూర్పుదిక్కున కస్సైటువారుండిరి- వారలు క్రీ. పూ. ౧౭౦౦లో గుర్రాలమీదసవారిచేస్తు బాబిలోనియాపైపడిరి- అంతవరకు బాబిలోనియావారు గాడిదలనేకాని గుర్రాలను చూచినవారుకారు- వారుగుర్రాలను చూచి భయపడి లోబడిపోయిరి. వారు గుర్రాలకు తూర్పుదేశపుగాడిదలు అనిపేరుపెట్టిరి-

• ఖడ్గగోత్రము

మనదేశంలో పూర్వకాలమున క్షత్రియులలో కలిసిపోయినవారంతా తాముసూర్యచంద్రులవంశం లోనివారని చెప్పుకొనేవారు- ముసల్మానులుకూడ తమ వంశానికి ప్రాధాన్యత ఉన్నదని చెప్పుచుండిరి- అల్ మొయిద్ అనేఅతను కైరో పట్నమును పాలించెను- అక్కడి విద్యాంసులు వారిని ప్రశ్నించిరి-"మహాప్రభో! తమగోత్రవంశావళి తెలుపగలరా?" అని ప్రశ్నించిరి- దీనికి తనకుటుంబము లోపుట్టిన అల్ మొయిద్ ఏమిచెప్పలేకపోయెను. వెంటనే తనఖడ్గాన్ని ఒరనుండిలాగి ఇదిగో ఇదినా గోత్రము, అని చూపించినాడు దీనికి సాక్ష్యమేమంటారా? ఇదిగో ప్రబలమైనసాక్ష్యం అని బంగారు నాణెలు తొలిలోనుండిలాగిలాగివారిపై చల్లుచేత చుట్టు వెదజల్లినారు- పూర్వీకుల గుణగణములను రించి చూచి నోరుమూసుకొని వెళ్ళిపోయినారు-

• అతి న్యాయము

పాలంప్రగీల్ గజనీపట్టణాన్ని ముట్టడించినప్పుడు తనసులాంచేతిలో ఒకగడ్డికట్ట ఒకకోడిపుంజు మాదిరాడు. ఇదెక్కడిదని రాజనిఅడిగినాడు. ఒకపల్లెనుండి ఖరీదుచెల్లించి తెచ్చినానని అన్నాడు. అందుకుపై పాదుషా "ఒరే, నేను నీకు వెలకు ౨౦రూపాయిలకు తీసుకొంటున్నాను- నీవెందుకు పైకమిచ్చి కొనకపోయితివి-" అనిపలికి శిక్షవిధించినాడు- వీన్నిరెండుకుంటుల గానరికి చతుష్పథంపైనికి వాన్ని ఈకట్టను ఈపుంజును వ్రేలాడకట్టెను,, గజనీప్రజలు ఈదృశ్యాన్ని చూచి ఇంతటి న్యాయప్రభువుతో మేము యుద్ధముచేయము- మాకిట్టిప్రభువేకావలెను అని తమకోటద్వారాలు తెరచి ఆహ్వానించుటకు స్వాగతమిచ్చిరి-

---

ముస్లింలీగ్ తీర్మానముపై డాక్టర్ లతీఫ్ గారివిమర్శ

హైదరాబాదుదక్కన్ ఆగస్టు ౨౫-

ముస్లిం లీగు కార్యకమిటి వారు బొంబాయిలో ఆమోదించిన తీర్మానముపై డాక్టర్ సయ్యద్ అబ్దుల్ లతీఫ్ గారు ఈ క్రిందివిమర్శను చేసినారు-

ముస్లింలీగుకు నిష్కపటముగ మేలుకోరు ప్రతివారును బొంబాయిలో దానికార్యకమితి ఆమోదించిన తీర్మానమును చూచిచాలా విచారపడగలరు- ౧౯౩౭ములో నుండి కాంగ్రెసు నిర్వహించిన తర్వాత దేశమునకు వాయకత్వము వహించుభారము కాంగ్రెసు తర్వాత అన్నిటికంటె గొప్పదగు పార్టీయైన లీగు పైబడినది- ఆపార్టీ చేయవలసినపని కాంగ్రెసు లీగులకు ఈరెంటికిని కలిపి బ్రిటిషుప్రభుత్వముతో గౌరవప్రదమైనఒడంబడికకు వచ్చుటకు తగినపరిస్థితులేర్పడునట్లు చేయుటయైయున్నది-

ఇట్టిఆశయమునకుతగినట్లుచేయుటకు గొప్పప్రయత్నము చేయుట జిన్నాగారు ఇప్పుడు చేయవలసియుండిరి-వారదిచేసినచో, ప్రజలు వారా కర్షించియుండెడివారు- ముసల్మానులు నిర్మాణకార్యధురీణులనుపేరు నిలిచియుండెడిది. కాని వారికదిఇష్టములేదు-బ్రిటిషుప్రభుత్వముతో సహా తక్కినపార్టీలు తాత్కాలికముగ ఒకప్రజాప్రతినిధిప్రభుత్వము నేర్పాటుచేసి, దేశరక్షణకై ప్రజలను సంఘటితులనుగ చేయునిషయమై చేయగలయాచనలను చేయుటకుముందే ఆపార్టీలతనవద్దకువచ్చి ఇంతవరకుదానిలక్ష్యమేమేమని పాకిస్తానునుతనకు బహూకరించవలెనని జిన్నాగారు కోరుచున్నారు-దేశమునిప్పుడెదుర్కొనుచున్న బాహ్యోపద్రవము గాని యభ్యంతరోపద్రవము గాని ఎంతటిదైనను వారు వ్యయముగాలపార్టీలవద్దకుపోవుట కిష్టపడుటలేదు-

ఈ హైఖరిముసల్మానులకైనను ఉపకారియేనా? పాకిస్థాను పాకిస్థానంటూ యంతముగేసందా జిన్నాగారమును సంతరించెనో ఎదరకాదైనట్టిదియు ముఖ్యమైనట్టిదియునగు దేశరక్షణసమస్యను గమనించకుండచేయుట!

బ్రిటిషుప్రభుత్వము వారు క్రిప్సుప్రణాళికతో ముసల్మానులకనసరమైనస్వయం నిర్ణయపుహక్కు నొసగిరి-అట్టికాంగ్రెసు వారును చేసిరి- వారలు జిన్నాగారిభాషలో చెప్పియుండకపోవచ్చును- కాని బ్రిటిషువారివిగాని కాంగ్రెసువారి గాని ఎతిగియున్నవారలకు వానిలిచ్చినదనినదేని రూపానికదమే-ఇదివరకే నిశదీకృతమైనదానిని మరలవిశదము చేయవలెనని తొందరపెట్టుటయుమూర్ఖమును కాలము వ్యర్థము చేయుట మగును-మనముదాని నెల్లగాఇట్టియపరిస్థితి మరింతవిషమించగలదు-

ఇప్పుడున్నపరిస్థితి నిజముగా ఎంతప్రమాదకరమైనదో జిన్నాగారుగ్రహించియున్నచో వారు ఇకఎంతమాత్రము పార్టీప్రతిష్ఠయను హీనభావము ఉపలోంగక వెంటనే వారిరి గాంధీమహాత్ములతో కలిసిమాట్లాడి వారిని బ్రిటిషుప్రభుత్వానికిని ముసల్మానులలో ఈ భారతీయులందరికిని శాశ్వతమైనహాయిదకు ఒప్పించవలెను-

---

భారతీయులకు పండిత మాలవ్యా హెచ్చరిక

కాశీ, ఆగస్టు ౨౫

పండిత మదనమోహనమాలవ్యా గారొకప్రకటనలో భారతీయులనిట్లు హెచ్చరించినారు:-

దేశమందంతటను యిప్పుడు దౌర్జన్యముతో కూడిన అల్లరులను చేయుచున్న వారందరును మహాత్ములపట్ల విశ్వాసఘాతకులగుచున్నారు- దేశమునకు మహానర్థమును కలిగించుచున్నారు-వీటిని గాంధిమహాత్ములును కాంగ్రెసు నాయకులును యెంతమాత్రము ఆమోదించరు-ఇవి వారి అహింసాసిద్ధాంతమునకు పూర్తిగావిరుద్ధములైనచర్యలు వీటివలన మహానర్థములు కలుగునని నాదేశీయులను హెచ్చరించుట నాకు ముఖ్యకర్తవ్యము- దేశహితమునకొరకు యావన్మందిస్త్రీలకును పురుషులకును కూడ యిదిమిక్కిలిపవిత్రమైనముఖ్యకర్తవ్యమే,

"మీరు అహింసకు అపఖ్యాతిని కలిగించరాదు-దౌర్జన్యములైన పనులనుచేయకూడదు-మీరిట్లుచేసినచో తెరుచేవించియుండవని మీరుస్పష్టముగా తెలిసికొనవలెను-"అని యీనెలమొదటిని బొంబాయిలో జరిగినఅఖిలభారత కాంగ్రెసు కమిటీలో గాంధిమహాత్ముడుమిక్కిలి స్పష్టముగా చెప్పినాడు- మహాత్ముడు తనప్రాణముల నర్పించవలెనను పంకల్పముతో నిరాహారదీక్షనుపూనునని తెలిపినది- అట్లు చేయవద్దని దేశములో యేమూలనుండియు మహాత్ముని కోరుచున్నాము-ప్రజలందరును దౌర్జన్యకార్యములనుచేయుట మానివేసినయెడల వారుమహాత్మునియెడ మిక్కిలి కఠినమైన సహాయమును చేసినవారలగుదురు."

మధ్యరాష్ట్రములో ఉపద్రవములు

మరల కాల్పులు

నాగపూరు ఆగస్టు ౨౧

నేడుదయమున మధ్యరాష్ట్ర ప్రభుత్వమువారిట్లొక ప్రకటనచేసినారు-

"చాందా జిల్లాలో చిమూరు గ్రామములో చాలఅల్లరులుజరిగినందున ఆగ్రామస్థులందరును కలిసి తప్పుడిగా ౫౦వేలరూపాయిల పన్నుక్రింద చెల్లించవలెనని ప్రభుత్వమువారుఆజ్ఞచేసిరి-ఈ గ్రామములో యిటీవల జరిగినఅల్లరులతో ముట్టుకట్టు గ్రామాలవారికిగూడ సంబంధమున్నందున ఆపరిసర గ్రామాలమీదకూడ యిటువంటిపన్ను విధించవలెనని ప్రభుత్వమువారాలోచించుచున్నారు- వర్ధాజిల్లాలో ఆష్టి మొదలైనగ్రామాలవారుకూడ ౫౦వేలరూపాయిలు పన్ను చెల్లించవలెననికూడ ప్రభుత్వమువారాజ్ఞాపించిరి-

టెలిగ్రాఫులు టెలిఫోనులు రైల్వేలు మొదలగువానికి నష్టముకలిగించినవారిని అరెస్టుచేసి శిక్షించుటకు కారణమగు తెలిపినవారికి ౫౦౦రూపాయలకుమించకుండ బహుమతియివ్వబడునని ప్రకటించుటకు ప్రభుత్వమువారు జిల్లాపోలీసు సూపరింటెండెంటులకుఅధికారమునిచ్చిరి!

బాలఘాటుజిల్లాలో వారాసివిలో ప్రజలుతిరుగబడి చాలాఅల్లరులుచేసినందున పోలీసువారు తుపాకులనుకాల్పవలసివచ్చినది-వారుమూడు కాయలనువదలిరి-ప్రజలలో ఒకనికి గాయములు తగిలినవి-

౧౯వతేదిసాయంత్రము ప్రజలుఉల్లంఘించి అల్లరులు చేసినందుకుపోలీసువారుమరల తుపాకులనుకాల్పవలసివచ్చినది-ఒకడుచనిపోయినాడు- ౩ మందికి గాయాలుతగిలినవి- ఈరాష్ట్రములో మరెక్కడను పెద్దఅల్లరులుజరుగలేదు. వార్ధసివిలో ఊరేగింపు జరుగుటవచ్చుచుండిన పోలీసులపైపడుల మీద ప్రజలురాళ్లువిసిరిరి-కానిస్టేబులలో కొందరికి కొద్ది గాయాలు తగిలినవి-

---

సింహళంలో భారతదేశ విరుద్ధ శాసనముల రద్దు

భారతీయులు కూలిపనికై సింహళద్వీపానికి పోరాదని నిషేధించుటకు ఇండియా ప్రభుత్వము వారుచేసిన శాసనమును రాలోపుపెట్టంబడుచున్నది నుండిరద్దుచేయుటకును కొత్తగాఇండియా ప్రభుత్వమున్ను సింహళప్రభుత్వమున్ను ఒడంబడికనుకుదుర్చుకొనుటకును ఇండియా సింహళ ప్రభుత్వములందు తాత్కాలికమైనఏర్పాటునుచేసికొనినవి. యుద్ధముముగిసిపోయిన తర్వాత రెండు ప్రభుత్వములును క్రొత్త ఒడంబడికను కుదుర్చుకొనగలవట

గ్రామంపై హర్ లదాడి

సుమారు ౨౦౦ను దిహార్ లుతయ్యారుతో సింధురాష్ట్రమందలి నవాబ్ షాలూకాలో చేరిన కోట్ ఆమ్ గ్రామంపైకి ఆగస్టు ౨౦తేదిరాత్రి ప్రవేశించిదోపిడీచేసి కొన్నిగుర్రములను కొంతసొత్తునుకొనిపోయిరి. వారలుంగలని గ్రామ సుతుడు- ఒకని చంపిరి గాయపరచిరి.

దేశనాయకుల విడుదలకోరిక

బెంగాలు ప్రోగ్రెసివు కొయలిషను పార్టీ తీర్మానము

కలకత్తా, ఆగస్టు ౨౧

బెంగాలుశాసనసభా ప్రోగ్రెసివుకొయలిషను పార్టీసమావేశము నేడు మధ్యాహ్నము ఏ-కే-ఫజ్లుల్ హకు గారి అధ్యక్షతన బెంగాలు అసెంబ్లీ భవనములో జరిగినది-అసభలో యీరీతిగా ఒక తీర్మానము చేయబడెను-

"గాంధిమహాత్ముడు, మౌలానా అబుల్ కలాం ఆజాదు గారు మొదలైన కాంగ్రెసు నాయకులు ప్రభుత్వమువారితో రాయబారములు జరుప గోరుచున్నను అందుకు వారికవకాశమునీయక ప్రభుత్వమువారు వారినందరిని అరెస్టు చేసినందుకు యీసభవారు విచారపడుచున్నారు-వీరిని అరెస్టు చేసినప్పటినుండి దేశమంతటను మిక్కిలి విక్షోభము అల్లరులు జరుగుచుండుటమిక్కిలి విచారకరము-ఈ అల్లరులవలన యిండియాలో యుద్ధ కార్యములకు ఆటంకము విధిగా కలుగగలదు-ఇండియా బ్రిటను దేశములకుపరస్పర ద్వేషము అధికమగును-అందువలన శత్రువులకు అనుకూలమైన వాతావరణము దేశములో యేర్పడును-ఇప్పుడు ప్రజలలోను ప్రభుత్వముతోను సహకరించుటకు సుస్థాపము అధికమగుచున్నది-ఇందువలన దేశములో ఇంకను చాల ఉపద్రవకరమైన స్థితియేర్పడగలదు- కష్టములు మిక్కిలి అధికమగును-దేశాంతటికిని మహానర్థము కలుగును-

బ్రిటిషు ప్రభుత్వమువారు కాంగ్రెసు నాయకుల నందరిని వెంటనే విడుదల చేయవలెను-ప్రతిష్టంభనమును తొలగించుటకు సరియగు ప్రయత్నము చేయవలెను,

వైస్రాయి, బ్రిటను ప్రధానమంత్రి, మిత్రమండలి విదేశాల ప్రధానాధికారులు, మొదలైనవారికిని మాపార్టీ నాయకుడు ఫజ్లుల్ హకు గారు చేసినవిజ్ఞప్తిని యీసభవారు ఆమోదించుచున్నారు-అతి త్వరకాలములోనే ప్రతిష్టంభనము తొలగవలెననుటకు యీ రాయబారము సఫలితము కాగలదని ఆశించుచుండవలెనని యీసభవారు ఫజ్లుల్ హకు గారిని కోరుచున్నారు.

బెంగాలు రాష్ట్రములో నల్లరులవిషయమున పోలీసువారు చాలనిరంకుశముగ ప్రవర్తించినట్లు తెలిసినదికనుక మంత్రివర్గము వారు దీనినిగురించి విచారణ జరుపవలెను-అపరాధులైన పోలీసువారిపై తగినచర్యను జరుపవలెను-

ఈ అల్లరులనణచుటకు ప్రభుత్వము వారిప్పుడు చర్యలను అవలంబించుచున్న పద్ధతిని దేశములో మిక్కిలి హెచ్చునుండి నిరసించుచున్నారు-ప్రభుత్వోద్యోగుల చర్యలపట్లసానుభూతిని తెలుపుచున్నారు-కాని యీసమయములో బెంగాలు మంత్రులు రాజీనామాలనిచ్చినయెడల చాల అనర్థము కలుగును, ఈపార్టీకి ముఖ్యమైన ఆశయములకు భంగము కలుగును- మంత్రులలో యెవరైనను తాము రాజీనామా నీయక తప్పదని నిర్బంధించుటకుతగిన పరిస్థితులేర్పడినయెడల అవశ్యముగా హకు గారితో ఆలోచించవలెను-మంత్రులలో యెవరైనను రాజీనామాల నివ్వవలెను ప్రధానమంత్రి ఫజ్లుల్ హకు గారియందు సంపూర్ణమైన విశ్వాసమున్నది-మంత్రులందరును తమ బాధ్యతలను ప్రశంసనీయముగా నెరవేర్చుచున్నారు."

మలమూత్రములనుమోసుకుపోవువారలు చాలిచ్చిన కనీసపు తీర్మానమునుపొందవలెను వారియిండ్లలోని పాయిఖానాలను దినమునకొకసారియైన పరిశుభ్రముగా ఉంచవలెను-అటుచేయకున్న యెడల మునిసిపాలిటీ జరిమానా విధించును- మలమును మోసి దానికేర్పరచిన బండ్లలో తీసికొనిపోవలెను- పాయిఖానా దొడ్డివద్దనే మోరీలవద్ద మలమును నూకి విడిచినచో వెంటనే పోలీసువారికి తెలుపవలెను- బజారు వీధులలో మలాన్ని తెరిచి వదలి తీసికొనిపోయినచో వారికిశిక్ష చేయబడును-అని హైద్రాబాదునగర పౌరసంఘము సూచించినది-

... ...

౧౩౫౧ ఫ. నీటిబంధకాలు (నల్లకుంట-ఢీపార్టు మెంటు) యొక్క వేకయొక్క వారాంతమును ప్రభుత్వమువారు ప్రకటించినారు- అందిన వార్తలు తెలిపినారు-చిన్నరోడ్లను కొన్నిటిని బాగు చేసినారు-కొన్నిరోడ్లవద్ద మంచిబంగ్లాలు కట్టినారు-కొన్ని నదులకు వంతెనలు వేసినారు- చెరువులు కొన్ని త్రవ్వించి ఏర్పాటు చేసి గ్రామబంగ్లాలలో ఉన్న వ్యాపీనవు భవనము రెండు మిలిటరీబంగ్లాలు ముఖ్యమైనవి-నల్లగొండలో తెగిపోయిన చెరువుల మరమ్మతు చేసినారు- ఇప్పుడు మొత్తము రోడ్లు ౫౦౩౦ మైళ్ళవిస్తీర్ణము. ఈశాఖపై మొత్తము ౧కోటి ౨౫ లక్షల ఖర్చు-ఈ సంవత్సరములో వ్యయమైనది.

రాయచూరులో దేవసాగరువద్ద కృష్ణనది వంతెనకట్టుచున్నారు-దానికి ౧౦ లక్షలవరకు ఖర్చగుచున్నది- భీమలో కూడ్లి పాదేమునకు కట్టుచున్నారు-నవాబుగంజ్ లో డిండ్లీపాజెక్టు సాగుచున్నది- డిండ్లీపాజెక్టు క్రింద ౩౦ వేల ఎకరములకు సాగుయగును-హైదరాబాదు నగరం త్రాగునీటి చెరువులవిస్తరణకై ౨౦ లక్షలరూపాయల ఖర్చుచేసినారు-ఉంటరు పేట దగ్గర ౭౩ లక్షలతో ఒకటి కట్టుచున్నారు-విద్యుత్తునుండి ౭౦ లక్షల ఆదాయం వచ్చినది.

ముఖ్యమైన ప్రకటన

హమామ్ టాయిలెట్ సబ్బుయొక్క ఆవశ్యకత ఎక్కువగుటవలన కావలసినంత సబ్బును తయారుచేయుటకు వలయుయంత్రసముదాయమును బొంబాయిలో క్రొత్తగాస్థాపించబడిన సంగతిని ప్రకటించుటకు టాటాఆయిల్ మిల్స్ కంపెనీవారు సంతోషించుచున్నారు,

కొన్ని నెలలబట్టి కావలసినంత సబ్బుదొరకకున్నప్పటికి ఈసబ్బును యుపయోగించుచుండిన ప్రతివారికి వారియెడ తెగని సహాయమునకు, ఓర్పుకు కంపెనీవారు తమకృతజ్ఞతను తెలియజేయుచున్నారు. ఇంతలోనే దేశమునందంతటను యధేచ్ఛగా సబ్బులభించగలదు.

సబ్బునకు వలయుమూలవస్తువుల ధరలు ప్రకృతపరిస్థితులమూలమున హెచ్చినందున సబ్బుయొక్క ఖరీదు తప్పనిసరిగా హెచ్చించవలసివచ్చినది. సబ్బుయొక్క శ్రేష్టగుణమును నిలుపుటకు వేరే మార్గము మరేదియులేదు.

దిటాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్,

టాటాపురం　　　　బొంబాయి

ఇసుకసంచులు, ఇటుకగోడలు

మీప్రాణములను రక్షింపవచ్చును.

అవి చేయలేనట్లయితే

మావద్ద భీమాచేసినచో మీపైన ఆధారపడియున్నవారిని మేము రక్షింతుము.

ప్రస్తుతము సాధారణ జీవితములకు యుద్ధ అపాయములకు అదనపుచార్జీలేదు

ఇంతవరకు చెల్లించిన క్లైయిములు	రు. 26,00,00,000 అకుమించినవి
అమలులోయున్న పాలసీలు	రు. 85,50,00,000 అకుమించినవి
1941 వ సంవత్సరాదాయము	రు. 5,00,00,000
నిధులుదాదాపు	రు. 30,00,00,000

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

స్థాపితము 1874　　　　హెడ్డాఫీసు, బొంబాయి.

బ్రాంచి ఆఫీసు: సరస్వతి విలాస్, లక్ష్మీరోడ్డు, పూనాసిటీ.

ఆర్గనైజింగ్ ఆఫీసు: మూసాబిల్డింగ్ ఇంపీరియల్ పోస్టాఫీసురోడ్డు హైద్రాబాదు-దక్కన్

సబ్బుల ధరలు

ఈ దిగువ నుదహరించిన ప్రఖ్యాతి గాంచిన వస్తువులకు ప్రస్తుతపు కాలమాన పరిస్థితులనుబట్టి యీ క్రింద వివరించిన ధరలు శ్రీనిజాం రాజ్యమునందు సరసమైనవి

		ఉస్మానియాసిక్క రు.	అ.
సన్ లైటు	పెద్దపెట్టె	8	0
..	చిన్నది	1	10
లైఫ్ బాయి	పెద్దపెట్టె	7	0
..	చిన్నది	1	10
లక్సు టాయిలెట్	పెద్దబిళ్ల	4	6
.. ..	చిన్నబిళ్ల	1	4
లైఫ్ బాయి టాయిలెట్	పెద్దబిళ్ల	4	6
.. ..	చిన్నబిళ్ల	1	4
లక్సు ఫ్లేక్సు	పెద్దప్యాకెట్	14	0
.. ..	మధ్యసైజు ప్యాకెట్	7	0
.. ..	చిన్నసైజు ప్యాకెట్	3	6
విమ్	పెద్దసైజు	13	0
..	మధ్యసైజు	7	0
మంకీ బ్రాండ్	రెండు బ్లాకులు కలసి	7	0
గాసేజస్ ఎంప్రెస్ పేల్	కోపు ఒకటికి	6	6
గాసేజస్ హవుసు వైఫ్స్ ఫ్రెండ్	కోపు ఒకటికి	14	0

ప్రజలయొక్క సౌకర్యార్థమై

లివర్ బ్రదర్సు (ఇండియా) లిమిటెడ్

వారిచే ప్రకటింపబడినది

L. Com 14-160 TL

దివ్యమైన రెండవ వారము

"కంగన్" "బంధన్" మరియు "నయాసంసార్" యొక్క నిర్మాతయగు ఆచార్యాగారు చేసిన నవ్యసృష్టి—

'కుమారబాప్'

کنوارا باپ

कुंवारा बाप

తారాగణము:—

కిషోర్ సాహు,
ప్రతిమాదాస్ గుప్త
అంజలీదేవి
బేబిలాల్
హోపి
మరియితరులు

KUNWARA BAP

జమర్రుదుమహల్ టాకీస్　ఆబిడ్ రోడ్డు, హైద్రాబాదు

రూజ్వెల్టుకు సర్ విజయ గారి విజ్ఞప్తి

మదరాసు, ఆగస్టు౧౯

విజయనగరం మహారాజకుమార్ సర్ విజయ గారు అమెరికా అధ్యక్షుడగు రూజ్వెల్టు గారికి ఈ క్రింది తంతిసందేశమును పంపినారు:-

"మీరు ప్రజాస్వామికవ్యవస్థలయుధాగారమునకు అగ్రనాయకులు. ప్రజాస్వామికవ్యవస్థాభిమానులలో గొప్పప్రజాస్వామికవ్యవస్థాభిమానులు. మీ గొప్ప మేధాశక్తియు, న్యాయబుద్ధియు సుప్రసిద్ధములు- చరిత్రలో అపూర్వమైనట్టియు, భారతదేశము లేదు ఎదుర్కొనుచున్నట్టియు ఉపద్రవమును తప్పించుటకు మీకే శక్తిగలదు- ప్రతి పార్టీయు, ప్రతిభారతీయుడును స్వాతంత్ర్యము కాంక్షించుచున్నారు- భారతదేశము స్వతంత్ర్యము లేకుండుట పిరికిపందలై విడిపోయి పోరిపోవుటకు గాదు. ఈదేశము మీ గొప్పజాతికి మిత్రముగా నుండి యుద్ధముచేసి విజయము కల్గించుటకు ఉపద్రవమును లేకుండ చేయవలెనని తహతహ పడుచున్నది- భారతదేశము ఇకఎంతమాత్రము పరాధీనదేశము కాదని ఏట్టి షరతులుగాని, మినహాయింపులుగాని లేకుండ ప్రకటించుటయు, యుద్ధరక్షణకై మిత్రులతో పాటు ప్రధానపాత్ర వహించుచు సంపూర్ణముగా భారతీయులచే జాతీయ ప్రభుత్వమును వెంటనే ఏర్పాటుచేయుటయు, ..."

వైస్రాయి కార్యనిర్వాహక సభ్యులకు బహిరంగలేఖ

సర్ విజయ గారు వైస్రాయిగారి కార్యనిర్వాహక సభ్యులకు ఈ క్రిందివిధముగా ఒక బహిరంగలేఖ వ్రాసి పంపినారు:—

"ఒకప్పుడు నా సహచరులుగనుండిన ప్రియమిత్రమా,

సంగ్రహ విషయాలు

రష్యా చాలాపెద్దదేశము. అందు ఉత్తరభాగమంతా నిరంతరం మంచుతో నిండినివారయోగ్యంగా లేదు- ఇది ఉత్తరధ్రువప్రాంతమందలివిషయం. రష్యాలోని నాల్గవభాగం అంతా ఈవిధంగా ఉన్నది- ఈనాల్గవభాగం ఇంగ్లాండు అంతా 3౦ అంతభాగం- ఇండియాకంటె ఒకటిన్నర రెట్లుండే భాగం ఇది- ఇంతపెద్ద భూభాగం వ్యర్థంగాపడి యున్నదే, దీనినుండి యేమైనా లాభంపుండ వలెనని రష్యాప్రభుత్వం తలంచినది ఈభాగాలలో పరిశోధనచేయుటకు పంపిరి. మంచునుపగలగొట్టు చువిద్యుత్తు. విమానాలు, వైర్ లెస్, వీటితోపని తీసుకొని ఈప్రాంతంలో పనిచేసినవారు సంవత్సరంలో నాల్గునెలలు ఉత్తరసముద్రంలో ఓడలు తిరిగేఅనుకూలం కల్గునని దానినుండి లాభంపొందుచున్నారు. ఆప్రాంతంలో ఆరునెలలు పగలు ఆరునెలలు అఖండమగా రాత్రి- అక్కడ విద్యుత్తును పెట్టి చీకటిబాధతొలగించినారు- అభాగంలో గనులు, నూనెలు ఉన్నవని కనుగొన్నారు- వాటిని ఉపయోగించుటకై ప్రయత్నం చేయుచున్నారు.

... ...

హిందూదేశములో నాలుగున్నర కోట్ల గొర్రెలున్నవి-వాటినుండి ఏటేటా కోట్ల ఉంతలకొంత ఉన్ని లభించుచున్నది- దాన్నికయ్యను రకోట్ల -అంతఅదాయము.

... ...

శ్రీలింగ్లిత్గో గారు ఇండియాలో గనులు చేసిన చందాలోనుండి ౧, 33, 333రూపాయిలు యింగ్లాండులో నావికులఆస్పత్రికట్టడానికి పంపినారు.

... ...

యుద్ధానికిపూర్వం సైన్యానికి సుమారు ౫కోట్లరూపాయిలు వ్యయం చేయుచుండిరి- ౧౯3౯లో ౧౫కోట్ల్కై వ్యయంచేసిరి- ౧౯౪౦ లోఎనిమిదిన్నర కోటిరూ॥ వ్యయమయ్యెను- ౧౯౪౧లో ౧3కోట్లయ్యెను ఈసంవత్సరం ౧౬కోట్లఖర్చును చేయుచున్నారు.

... ...

ఉసిరికాయలో విటమిన్ సీ, సమృద్ధిగా ఉన్నది- దీనిని మందులలో ఆయుర్వేదవైద్యులు చాలా వాడుతుంటారు. స్కర్వీజ్వరాల చికిత్సలో ఇది చాలాపనిచేసిందని డాక్టర్లు ఒప్పుకొంటున్నారు- పచ్చిఉసిరికాయలే శ్రేష్ఠం- ఏటిరసంతీసి గోలీలుగాచేసి నిలువయుంచుటఏర్పాటు చేయుచున్నారు దానివలన విటమిన్ సీచెడకుండా పనికివచ్చును- ఆయుర్వేదవైద్యులన్నా దీన్ని గమనించగలరు-

... ...

ఈసంవత్సరం నూలుబట్టలు సైన్యానికి ౧౫ కోట్లుగలంతలరూపాయిలవిసప్లయిచేయవలెనని హిందూస్థానం మిల్లులకు ఆర్డరిచ్చినారు- అదికూడా బట్టలధర పెరుగుటకొక కారణమై ఉంటుంది-

... ...

కలకత్తాలో ఒకవిధమైన సైన్యంఉంది- అది బిచ్చగాండ్రసైన్యం. ఆనగరంలో ౭౦౦౦ మంది బిచ్చగాండ్రున్నారు- అందు ౪౦౦౦మంది దిట్టముగాను ఆరోగ్యంగా తిరుగుతూను ఏమి చింతాలేకుండా తిరుగుచున్నారు- ఈ సోమరిపన్యాములను నగరంనుండి వెళ్ళగొట్టే ఏర్పాటు చేయుచున్నారు-

... ...

యంత్రాలునడుపుట నేర్చుకొనుడు

భారతదేశంలో అందరున్నూ పరిశ్రమలుయంత్రాలుకావలెనని అందోళనపడుచున్నారు- కాని యంత్రాలపనిచేసేవారుమాత్రము కావలసినంత ఉండిలేరు- ఈయుద్ధసమయములో ఉండి అవకాశ ...హైదరాబాదు రాష్ట్రంలో మాదాపు పరిశ్రమలుస్థాపించగోరుచున్నారు. కానివారికిని ఇదేఅవస్థ యంత్రాలను నడపగలవారు ...

విద్యాభివృద్ధికి మహాకాళీ మంత్రము

కాళిదాసుఅజ్ఞత: మోయవాడైనప్పటికి ఈ కాళీమంత్రోపమహిమచే గొప్పవాడైనాడు. విద్యార్థులు మేముపదేశించెడి మంత్రమును పఠించినచో ఎంత మందమతులైనను అద్భుతమేధాశక్తి ఏకసంథ గ్రాహిత్వము వాక్పటిమకల్గి గొప్పవిద్యావంతులై ఎంత కఠినపరీక్షలయందైనను ఉత్తీర్ణులగుటయేగాక గొప్ప ఉద్యోగములను పొందెదరు, శతావధానులందరు యీమంత్రోపాసనచేతనే గొప్పవారగుటకు కారణము. ఈ పత్రికాబ్దం మీఅక్షయసౌభాగ్యం ... కూడదు

దాసరిపురుగుకు మంత్రోదకం

మేముపంపే మంత్రోదకం 2 కడవలనీళ్ళలో కలిపి చెట్లపైచల్లితే దాసరిపురుగులు ఒకరోజులో నాశనమగును. చెట్లు బాగుండును రూ 2 లకు సీసా౧. పి 0-8-0

గత్తర, కలరాకు మంత్రోదకం

మేముపంపే మహాకాళీ మంత్రోదకం లో పలికి పుచ్చుకొన్న ప్రతివారుగూడా గత్తరబాధ తగ్గి జీవించితీరదరు. గత్తర సోకినవెంటనే పుచ్చుకోవలెను కనుక ముందుగా దగ్గరయుంచుకోవలెను. 1 సీసా రూ 2౹౧. పి 0-8-0

ఈ టన్నంసొమ్ము మాప్రాంతంకాదు ... మహాకాళీ ఈశ్వరాలయమును కట్టించుచున్నారు. ...

మళ్యాళ దేవతా మంత్రాలయము

మలకపేట 252 బి. హైదరాబాదు

బీహారులో ఘోరములైన అల్లరులు

బీహారుప్రభుత్వమువారు అగస్టు ౨౫ వ తేదీన ఒకప్రకటనలో ఈక్రిందిసమాచారమును తెలిపినారు:-

"అగస్టు ౧౯ వ తేదిన పాట్నా జిల్లాలో ఒక గుంపుపైనను ఈరోజ్పూరులో ఇంకొకచోట మూకలపైనను పోలీసులు కాల్పులు జరుపవలసివచ్చుటచే ౧౮ మంది చనిపోయిరి-

దేవఘడ్‌లో దహనములు

దేవఘడ్ లో ఒకగుంపు భర్తీకావడానికి వచ్చినవారలుంటున్న స్కూలును తగుల బెట్టినారు- స్టేషనుచుట్టుపట్ల ఉన్న భవనములను దగ్ధముచేసినారు- ఒక మోటారుబస్సుకు చాల నష్టము కలిగించినారు- దుంకాలో న్యాయస్థానములో చాలఅల్లరులు చేయుచుండగా కొందరినిఅరెస్టుచేసినారు:

అరెస్టులు, శిక్షలు

గాంధీ సేవా సంఘముయొక్క అధ్యక్షుడగు కిశోరిలాల్‌గారు అగస్టు ౧౯ వ తేది ప్రభాతకాలమున సేవాగ్రామాశ్రమములో అరెస్టుచేయబడి వర్ధాజైలులో నుంచబడినారు-

(అ-ప్రె-)

సూరత్‌లో అగస్టు ౨౨వ తేదీ ఉదయమున ప్రభుత్వనిషిద్ధ పత్రికను ప్రచురించినందుకై నవ్యర్‌లాల్ హెచ్-సోని, విశ్వాస్, యం-దావే, నరయూబాల అనువారలు అరెస్టుచేయబడిరి-

(యు-ప్రె-)

పంజాబ్ రాష్ట్రములో రాందాస్ అనుఒక కాంగ్రెసు ప్రచారకుడు ఆక్షేపణీయమగు కరపత్రములను పంచినందుకై అతనికి అగస్టు ౨౨ వ తేదీన ఒక సంవత్సరము కఠినకారాగారవాసశిక్ష విధించబడినది-

(అ-ప్రె-)

కటక్, అగస్టు ౨౩

శాస్త్రీ అనువారు "సమాజ్" అనుఒరియాదినపత్రికయొక్క జాయింటు సంపాదకుడు వారిని రాత్రి నిద్రపోవుచుండగా, జనరల్ ఆస్పత్రిలో రోగియగు తనకుమారుని కనిపెట్టుకొని యుంటుండగా అరెస్టుచేసినారు-

(యు-పి-)

ప్రచురణలనుమానిన మరికొన్ని పత్రికలు

నాగపూరు అగస్టు ౨౨

"నవభారత్" అను హిందీ దినపత్రిక "రాష్ట్రమాత్" అను మరాఠీ దినపత్రిక యాజమాన్యములు తమపత్రికలను ఇదివరలో తెలిపినట్లు ఒకవారం దినాలవరకుమాత్రమేగాక కొంతపరిమితి లేకుండా ప్రచురించుటను మానుకొంటిమని ఇప్పుడు తెలిపిరి-

కాశీ, అగస్టు ౨౨

'ఆజ్' పత్రికయజమానులు దాని ప్రచురణను రేపటినుండి మానివేయించినారు.

కరాచీ అగస్టు ౨౧

ఇక్కడి "హిందు" అను దినపత్రిక ప్రచురణ నేటినుండి మానబడినది-

కాలికట్టు అగస్టు ౨౩

"మాతృభూమి" అను మళయాళదినపత్రికప్రచురణను మానుకొనినది- (అ-ప్రె)

సూరతు అగస్టు ౨౨

"ప్రజామిత్ర" అను గుజరాతివారపత్రిక ప్రచురణను మానుకొనినది- (యు-ప్రె)

మీరట్ జిల్లాలో పోలీసుల కాల్పులు

మీరట్ జిల్లాలో నిగ్రామాలలో ప్రభుత్వము వారిఆస్తులకు కొంతనష్టము కలిగించబడెను- అందుకుగాను మూకలు తుపాకులతో కాల్పులు చేయవలసివచ్చినది- మొదాహలో పెద్దగుంపు ఒక పోలీసుస్టేషనును ముట్టడించగా ఇద్దరుకాని స్టేబుల్సు గాయపడుటచే ఒకసారి కాల్పులు జరపవలసి వచ్చెను- ఇద్దరుమరణించిరి- ఇతరులెవరును గాయపడియుండరు- అగస్టు ౧౯ వ తేదీన సర్ధానాకద్ద ఒకగ్రామంలో ఒకపోలీసు జట్టును గుంపువెదిరించగా తుపాకులు కాల్చవలసివచ్చినది ఇదిరెండవది ఇందు లో ఒకరుచనిపోయిరి- అయిదుగురు గాయపడిరి- జిల్లాయంతటా సైనికులు పోలీసులు గస్తు తిరుగుచున్నారు- (అ ప్రె.)

సూరత్ పురపాలక సంఘమునకు అధికార భ్రంశము

సూరత్ అగస్టు ౨౨

సూరత్ పురపాలకసంఘముయొక్క పరిపాలనవ్యవహారములలో చిక్కువచ్చినది- అందులో అధికసంఖ్యాకులుగనున్న కాంగ్రెసుసభ్యులు రాజీనామాలనిచ్చినారు- అందువల్ల బొంబాయి ప్రభుత్వమువారు ఆపురపాలకసంఘవ్యవహారములను జరిపించుటకు అధికారములను ఆసంఘముయొక్క ప్రధానాధికారికి యిచ్చినారని తెలియుచున్నది- (యు-ప్రె-)

చందా వివరాలు
సం॥రము చందా ౭ హాలీ రూపాయిలు
ఆరునెలలకు ,, ౩-౧౦-౦ ,,
బ్రిటిషిండియాలో సం॥ చందా ౬ కల్దారు
విడిప్రతిక ౦-౧-౨
పాతప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika 8

The only popular paper that reaches the masses in the Dominions

Best Medium For Advertisement

Volu 17 — No 32 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 27—8—1942

స్టాలిన్గ్రాడుకు ఉపద్రవ స్థితి

ఇరాఖు, ఇరానులకు ప్రత్యేకముగ ఒక బ్రిటిషు సేనాని

ఆగస్టు ౨౦-౨౧ తేదులలో నానాకేంద్రములనుండి వెడలిన యుద్ధవార్తలిట్లు తెలుపబడుచున్నవి.

చైనా

చైనాలో చూక్యాంగు రాష్ట్రములో చైనీయ సేనలు లిష్యుయను దక్షిణములో కొంత ముందుకు సాగినవి. [illegible]

పసిఫికు ప్రాంతము

సాలమన్ ప్రాంతములో అమెరికావారి సేవ [illegible] కొన్ని సాలమన్ దీవులను ఆక్రమించినట్లు అమెరికా నౌకాధికారులు ప్రకటించినారు. [illegible]

రష్యా

[illegible]

మించిన జర్మను సామగ్రినొకయను ముంచివేసినదట.

రష్యాకు వెండెల్ విల్కీగారు

రష్యాకు అమెరికానుండి రూజ్వెల్టుగారి ప్రత్యేక ప్రతినిధిగ వెండెల్ విల్కీగారు అమెరికావారి యుద్ధప్రయత్నములను గురించి ఎఱుకపరచుటకై పోవుచున్నారు. వీరు ఈజిప్టు అరేబియా పాలెస్టైను సిరియా తుర్కీ ఇరాఖ్ ఇరానులగుండా పోయి అక్కడ అమెరికను అధికారులతోను ఆయా రాజ్యముల అధికారులతోగూడ సంభాషించెదరట.

జర్మనీకి రూజ్వెల్టు హెచ్చరిక

జర్మనీవారు ఆక్రమించిన దేశాలవారలనేకుల వధచేయుటకై [illegible]

ఆగస్టు ౨౨, ౨౩, ౨౪ తేదీల విశేషాలు

చైనా:- చైనాలో కియాన్సి రాష్ట్రములో [illegible]

రష్యాలో జర్మనులు కాకేసస్ లో ప్రవేశించి దానిగుండా ఇరాను సరిహద్దువరకు పోవుచున్నారు. వారు ఇరాను సరిహద్దుకిప్పుడు ఒక గంటలో విమాన ప్రయాణముతో చేరగలిగినంత చేరువనున్నారు. అందువల్ల జర్మనులు ఇరానులోకి ప్రవేశించవచ్చునేమో యను భయము కలుగుచున్నది. [illegible]

రష్యా:- రష్యాలో దక్షిణమందు [illegible]

ఇమ్మిహార్ హాజరీ

[illegible]

జర్మనీ ఇటలీలతో బ్రేజిలు యుద్ధస్థితి

జర్మనీ, ఇటలీలతో బ్రేజిల్ రాజ్యము యుద్ధస్థితిలోనున్నట్లు ఆగస్టు ౨౨వ తేదిన బ్రేజిల్ రాజ్యప్రభుత్వమువారొక ప్రకటనచేసినారు. ఉరుగ్వే రాజ్యముకూడ ఇట్లేచేయగలదని ఉరుగ్వే ప్రధానమంత్రి ఆ దేశోత్సవప్రకటించినాడు. పడమటి ఆఫ్రికాకు పోయ్యేనౌకలు విమానాలుమార్గమధ్యమున బ్రేజిల్ దిగుటకు అనుకూలముకాబట్టి బ్రేజిల్ ప్రభుత్వప్రకటన అందఱిలోను సంతోషము కలిగించినది.

అప్పుడు బ్రేజిలులో ఒకచోట జర్మనులు నిర్మించిన విమానాల క్షేత్రమొకటి రహస్యమునుండి బయటపడినట్లు వార్తవచ్చినది. దానిని గురించి విచారణలు జరుగుచున్నవి.

పరిశిష్టములు

వారోబ్ర ఆనేక అమెరికను సామగ్రి నౌక ఆఫ్రికాలో కాంగోనది ముఖద్వారం వద్ద ముంచివేయబడినదట.

మరికొన్ని అమెరికను సేనలు ఉత్తర ఐర్లాండులో వచ్చిచేరినవి.

అగస్టు ౨౨వ తేదివేకువన జర్మను విమానమొకటి ఉత్తర ఐర్లాండు తీరమునకు వచ్చినది. అక్కడ బ్రిటిషు విమానాలు వాటిని చెదరించినవి.

స్పెయినునుండి అక్కడి బ్రిటిషు రాయబారి సర్ సేమ్యూయల్ హోర్ గారు ఇప్పుడు ఇంగ్లాండునకు చేరుకొన్నారు. అక్కడ బ్రిటిషు ప్రభుత్వంతో మాట్లాడవలసి యున్నదట. ఏమిటో తెలియదు.

చర్చిల్ గారు

వీరు సురక్షితంగా తిరిగి విమానములో అగస్టు ౨౪వ తారీకున ఇంగ్లాండుకు చేరుకొనినారు.

ముత్యేశ్వరు, వీరానందు, నరసింగరావు, గంగారాం, అనువారు ౧౧ మెహరుదాదు సుల్తానుబజారున సత్యాగ్రహంచేసినందులకును చెరిరెండుమాసాల జెయిలుశిక్ష ౨౦రూపాయిల జుర్మానా న్యాయస్థానమువారు విధించిరి. [illegible] సత్యాగ్రహం చేసిన రామేశ్వరసింగు మూడు నెలలు జెయిలు శిక్ష విధించిరి. [illegible]

...

క్రిప్సు ఫండుకు గాను [illegible] గారు ౧౦౦౦ రూ॥ చందాయిచ్చినారు.

...

బిరకగడబిడలు [illegible] మొహమ్మద్ అలీ అను వార్నాడీ కొందరు [illegible] పెట్టబడియుండెను. క్రింది న్యాయస్థానములో యావజ్జీవ శిక్ష విధింపబడియుండెను. [illegible] హైకోర్టులో పునర్విచారణకు [illegible] అచ్యుత విఠల్ దాసు పైకేసు రుజువు కాలేదని వదలివేసిరి.

...

బీదుజిల్లాలో [illegible] ప్రభుత్వమువారు దేశరక్షణ శాసనము ప్రకారము అరెస్టు చేసినారు. వారిలో పరాంజపే, ఆర్.డి. దేశపాండే గారున్నారు. (ఏ-పి-)

...

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B.A. B.L.